సోమవారం 22-7-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 401 పేజీలు: 4 | ₹6
EPAPER.MUNDADUGU.COM
దినపత్రిక
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




కేదార్ నాథ్ యాత్రలో విషాదం

మిగతా 2లో



బాలుడిని బలి తీసుకున్న నిఫా వైరస్

మిగతా 2లో



చీరకట్టులోనే మగువల అందం

మిగతా 4లో




అవయవదానాన్ని ప్రోత్సాహిస్తున్న రైల్వే శాఖ

మిగతా 5లో

## ఉజ్జయిని మహంకాళి సన్నిధిలో రేవంత్ రెడ్డి

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- హజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు



ముందడుగు హైదరాబాద్:
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి రేవంత్ రెడ్డికి అర్చకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షా లు కురిసి తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లనున్నారు. నేడు రాత్రి లేదా సోమవారం ఉదయం రాహుల్ గాంధీతో సమావేశం కొన్నారు. ఎన్నికల ముందు వరంగల్ నిర్వహించిన రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అప్పడే రూ.2 లక్షల రుణ మాఫీ హామీ ఇచ్చారు. తాజాగా ఇచ్చిన హామీని కాంగ్రెస్ అమలు చేస్తోంది. రైతులకు రూ.లక్ష లోపు ఉన్న రుణాలు మాఫీ చేసింది. ఆగస్ట్ 15 కల్లా రూ.2 లక్షల రుణ మాఫీ చేయనున్నట్లు ప్రకటించింది.



## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

### క్రమంగా పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

### ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు బంద్

ముందడుగు భద్రాచలం:
ఎడతెరిపి లేని వర్షా లకు భారీగా వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నిన్న 34 అడుగులు ఉన్న గోదావరి నీటి మట్టం ఆదివారం సాయంత్రం 7 గంటలకు 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇంకా పెరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. భద్రాచలంలో నీటిమట్టం మిగతా 2లో

## తెలంగాణలో రాగల మూడు రోజులు వర్షాలే

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



ముందడుగు హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రాగల మూడు రోజులు ఉరుములు మెరుపులతోపాటు గంటకు 30కి.మీ నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన మిగతా 2లో



## బంగ్లాదేశ్ ప్రజలకు ఆశ్రయం కల్పిస్తాం

- మానవతాదృక్పథంతో వారిని చేరదీస్తాం
- మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

ముందడుగు పశ్చిమబెంగాల్:
పొరుగు దేశం బంగ్లాదేశ్ నుంచి వచ్చే ప్రజలకు ఆశ్రయం ఇచ్చేందుకు రాష్ట్రం ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు మిగతా 2లో

ముందడుగు
సోమవారం, 22-7-2024, హైదరాబాద్

# కేదార్ నాథ్ యాత్రలో విషాదం

## కొండచరియలు విరిగి ముగ్గురు యాత్రికులు మృతి

ముందడుగు ఉత్తరాఖండ్:

కేదార్ నాథ్ యాత్రలో విషాద ఘటన జరిగింది. కొండచరియలు విరిగి పడటంతో ముగ్గురు యాత్రికులు మృతి చెందారు. గౌరీకుండ్ - చిర్బాసా మధ్యలో కొండ చరియలు విరిగి పడటంతో ముగ్గురు భక్తులు మరణించగా మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఒక వ్యక్తిని రుద్రప్రయాగ్ జిల్లాకు చెందినవాడిగా గుర్తించారు.

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడినవారిని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



ప్రస్తుతం ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గౌరీకుండ్ – కేదార్ నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో ఉన్న చిద్వాసా ప్రాంతానికి సమీపంలో ఆదివారం ఉదయం సుమారు ఏడున్నర గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ అధికారి నందన్ సింగ్ రాజ్వర్ వెల్లడించారు.

# బంగ్లాదేశ్ ప్రజలకు ఆశ్రయం కల్పిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. పొరుగు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలతో అనిశ్చితి నెలకొన్న సమయంలో మానవతాదృక్పథంతో వారిని చేరదీయాలంటూ ఐక్యరాజ్యసమితి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. " బంగ్లాదేశ్ సార్వభౌమ దేశం. అందువల్ల ఆ దేశం గురించి నేను మాట్లాడకూడదు. అక్కడి సమస్యపై ఏం మాట్లాడాలనుకున్నా కేంద్రమే మాట్లాడాలి. కానీ, బంగ్లాదేశ్ ప్రజలు నిస్సహాయ స్థితిలో పశ్చిమబెంగాల్ తలుపుతడితే.. వారికి కచ్చితంగా ఆశ్రయం కల్పిస్తాం" అని అన్నారు. అనిశ్చితి ఏర్పడిన ప్రాంతాలకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు మానవతా సాయం అందించాలని ఐరాస చెప్పినందువల్లనే వారికి ఆశ్రయం కల్పించేందుకు ముందుకొచ్చామన్నారు. బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న బెంగాల్ ప్రజల బంధువుల్ని వెనక్కి రప్పించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యవసరపరిస్థితుల్లో బెంగాల్‌కు వచ్చేసి.. తిరిగి సొంతింటికి వెళ్లలేక ఇబ్బంది పడుతున్న వారికి కూడా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

# తెలంగాణలో రాగల మూడు రోజులు వర్షాలే

(మొదటిపేజీ తరువాయి)

మోస్తరు వర్షా లు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. చిలికా సరస్సు వద్ద కేంద్రీకృతమైన వాయుగుండం రాత్రి ప్రస్ఫుటమైన అల్పపీడన ప్రాంతంగా బలహీనపడిందని తెలిపింది. ఈ అల్పపీడనం వాయువ్య దిశలో కదిలి ఆదివారం ఉదయం ఒడిశా-ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రానున్న 12 గంటల్లో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అల్పపీడనంగా బలహీనపడే అవకాశముందని వివరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షా లు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షా లు కురిసే అవకాశముందని ప్రకటించింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది.

# వీధి కుక్కల బారి నుంచి మా ప్రాణాలు కాపాడండి

## పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన చిన్నారులు



ముందడుగు హైదరాబాద్ :

హైదరాబాద్ నగరంలోని వీధి కుక్కల బారి నుండి తమ ప్రాణాలు కాపాడండి అంటూ చిన్నారులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గం కొంపల్లిలోని పలు కాలనీల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ...దొరికిన వాళ్లని వేటాడుతున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని, కొంపల్లి మున్సిపల్ కమిషనర్,చైర్మన్ ల పై చర్యలు తీసుకోవాలని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు పలు కాలనీలకు చెందిన చిన్నారులు. ఇంత మంది పిల్లలు ఒక్కసారిగా పోలీస్ స్టేషన్ కు రావడం చూసి అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో ప్రజలు బైటికి రానంతగా కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, వాటి భారీన నుండి తమకు రక్షణ కల్పించాలని ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన...కనీస జాగ్రత్తలు తీసుకోకుండా అలసత్వం వహిస్తున్నారని చిన్నారులు అవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని,అలాగే సిఎం రేవంత్ రెడ్డి అంకుల్, కమిషనర్ అంకుల్, స్థానిక ఎమ్మెల్యే వివేక్ అంకుల్ తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్లకార్డులు ప్రదర్శించారు.



# బాలుడిని బలి తీసుకున్న నిఫా వైరస్

## కేరళ మలప్పురం జిల్లాలో కలకలం

ముందడుగు కేరళ:

కేరళలో నిపా వైరస్ ఓ బాలుడిని బలి తీసుకున్నది. మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడు ఆదివారం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. వైరస్ సోకిన బాలుడిని వెంటిలెటర్‌పై ఉంచి చికిత్స అందిస్తుండగా గుండెపోటు రావడంతో కన్నుమూసినట్లుగా సమాచారం. వైరస్ సోకిందని గుర్తించిన కొద్ది గంటల్లోనే.. బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. అంతర్జాతీయ నిబంధనల మేరకు బాలుడి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో నిపా వైరస్ కేసులు వెలుగు చూడడంతో కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. బాలుడి హై రిస్క్ కాంటాక్టులను ఇప్పటికే గుర్తించి.. వారిని కాపాడేందుకు ఆస్ట్రేలియా నుంచి కొనుగోలు చేసిన మోనోక్లోనల్ యాంటీబాడీలను ఆర్డర్ చేసింది. వైరస్ సోకిన బాలుడు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించినట్లు ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్క్ తెలిపారు. గతేడాది సెప్టెంబర్ తర్వాత నమోదైన తొలి నిపా కేసుగా పరిగణించారు.

# భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

(మొదటిపేజీ తరువాయి)

43 అడుగులకు పెరిగితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. వరద నీరు పెరగడంతో భద్రాచలం స్నాన ఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు నీటిలో మునిగిపోయాయి. చర్ల మండలం వద్ద ఈత వాగుపై నుంచి వరద నీరు పారడంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలం వద్ద సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. భద్రాచలం నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు వెళ్లే ప్రధాన రహదారి చట్టి వద్ద వరద నీరు చేరడంతో తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి.




గోదావరి దిగువన ఉన్న శబరి నదికి వరద నీరు భారీగా పోటెత్తడంతో భద్రాచలం నుంచి వరద నీరు దిగువకు నెమ్మెదిగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 8,38,117 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది.

ముందడుగు
సోమవారం, 22-7-2024, హైదరాబాద్

## ఎల్&టి మెట్రో రైల్ లిమిటెడ్‌తో
# జతకట్టిన రాపిడో




ముందడుగు హైదరాబాద్:
రైడ్-హెయిలింగ్ సర్వీస్ రాపిడో హైదరాబాద్ లోని తమ వినియోగదారులకు సమీకృత ప్రయాణ పరిష్కారాన్ని అందించడానికి ఎల్&టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌తో జతకట్టింది. ఈ సహకారంతో వినియోగదారులు రాపిడో యాప్ ద్వారా నేరుగా మెట్రో టిక్కెట్‌లను బుక్ చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది.

ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా 15% టిక్కెట్ విక్రయాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు. ప్రయాణికులు యాప్ ద్వారా సమీపంలోని మెట్రో స్టేషన్‌కు రైడ్‌ను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం కూడా ఉంది. తద్వారా వారు ఎంచుకున్న గమ్యస్థానాలకు టిక్కెట్లను సులభంగా కొనుగోలు చేయవచ్చు. రాపిడోతో కొత్త భాగస్వామ్యం చివరి-మైల్ కనెక్టివిటీకి సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించడం ద్వారా ఈ నిబద్ధతను పెంచుతుందని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి ఉద్ఘాటించారు. శనివారం ఒప్పందాన్ని ప్రకటించిన కార్యక్రమంలో ఎండి, సిఇఒ కెవిబి రెడ్డితో పాటు, మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ, సుధీర్ చిప్లుంకర్, సిఓఓ, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టమ్‌కు అధిపతి బిభుదత్త మిశ్రా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆందోళనలు విరమించి చదువుకోండి
### బంగ్లాదేశ్ విద్యార్థులను కోరిన సుప్రీంకోర్టు

ముందడుగు బంగ్లాదేశ్:
బంగ్లాదేశ్ విద్యార్థులు ఆందోళన విరమించి తిరిగి తరగతులకు వెళ్లాలని ఆ దేశ సుప్రీం కోర్టు కోరింది. గత కొన్ని రోజులుగా అక్కడ హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించినా, సైన్యాన్ని మోహరించినా ఫలితం కనిపించడం లేదు. దీనిపై ఆదివారం సుప్రీంకోర్టు అత్యవసరంగా విచారించింది. గత మంగళవారం నుంచి మొదలైన ఆందోళనల్లో హింసవల్ల ఇప్పటి వరకు 100 మందికి పైగా మరణించారు. వేల మంది గాయపడ్డారు. ఘర్షణలు చల్లారకపోవడంతో.. కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఘర్షణల నేపథ్యంలో బంగ్లా ప్రధాని షేక్ హసీనా విదేశీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆమె స్పెయిన్, బ్రెజిల్ వెళ్లాల్సి ఉండగా.. దాన్ని రద్దు చేసుకొని ఆందోళన చేస్తున్న



విద్యార్థులను చర్చలకు ఆహ్వానించారు.

బంగ్లాదేశ్‌లో చదువుకుంటున్న పలువురు భారత విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి చేరుకుంటున్నారు. ఇప్పటివరకు సుమారు 1,000 మంది విద్యార్థులు వచ్చారు. వారిలో 778 మంది సరిహద్దు మార్గాల ద్వారా రాగా, మరో 200 మంది విమానాల్లో సొంత దేశానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు.

## మేర కులస్తులను
# బిసి-A లో చేర్చాలి
### తెలంగాణ మేర జెఏసీ డిమాండ్

ముందడుగు హైదరాబాద్:
కుల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మేర కులస్తులను బిసి-D నుండి బిసి-A లోకి చేర్చాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పత్రికా ముఖంగా బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తెలంగాణ మేర సంఘాల ఐక్యవేదిక మేర జెఏసీ విన్నవించారు. ఈ సమావేశంలో మేర జెఏసీ కన్వీనర్ మునిగాల రాము, వ్యవస్థాపక అధ్యక్షుడు సంగ వెంకటరాజం, సలహాదారు మునిగాల రమేష్ మొదలగు సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మేర కులస్తులు వ్యవసాయం మీద కాకుండా బట్టలు కుట్టే పని వృత్తి మీదనే ఆధారపడి జీవిస్తున్నారని కాబట్టి BC -D నుండి BC -A లోకి మార్చాలని బీసీ అభివృద్ధి పట్ల చిత్త శుద్ధితో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యంగా రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా



విలేకరుల సమావేశంలో మనవి చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థాయిలలో మేర కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పరంగా బట్టలు కుట్టే టెండర్లు మేర కులస్తుకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మేర జేఏసీ కో- కన్వీనర్ లు సింగ్ విష్ణు, మేడిగా సంతోష్, స్వామి, పోల్కం శ్రీరామ్, పాడిశెట్టి దేవదాస్, శీలం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతికి ఉన్న మహిళలను
# పూడ్చే ప్రయత్నం

- ఆందోళన చేస్తున్న వారిపై మట్టి కుమ్మరించారు
- మధ్యప్రదేశ్‌లో జరిగిన దారుణ సంఘటన


ముందడుగు మధ్యప్రదేశ్:
ట్రక్కుతో మట్టిని తెచ్చిన కొందరు వ్యక్తులు.. ఇద్దరు మహిళలపై పోసి పూడ్చేందుకు ప్రయత్నించారు. స్పందించిన స్థానికులు వారిని రక్షించారు. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్ రీవా జిల్లాలోని హినౌతాలో వెలుగు చూసింది. మన్‌గావా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే, దానిని వ్యతిరేకిస్తూ కొందరు మహిళలు ఆందోళన చేపట్టారు. ఆ భూమిని తాము లీజుకు తీసుకున్నామని వాదిస్తూ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో నేలపై బైఠాయించిన ఇద్దరు మహిళలను పట్టించుకోని ట్రక్కు డ్రైవర్.. అందులోని మట్టిని వారిపై పారపోశాడు. అప్పటికే



వాళ్ల నడుము వరకు మట్టి పూడుకుపోయింది. దాంతో అప్రమత్తమైన స్థానికులు వారిద్దరిని రక్షించి, స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనను ధ్రువీకరించిన స్థానిక పోలీసులు.. ఈ దారుణ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై మధ్యప్రదేశ్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు జీతూ పట్వారీ విమర్శించారు. మహిళలపై నేరాలు మధ్యప్రదేశ్‌లోనే నమోదవుతున్నాయన్న ఆయన.. వారికి సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ముందడుగు
సోమవారం,
22-7-2024,
హైదరాబాద్

# శ్రీశైలం మల్లన్న సేవలో అర్ధనారీశ్వర స్వామి



ముందడుగు శ్రీశైలం:

శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయానికి భ్రమరాంబ అమ్మవారి దర్శనానికి అర్ధనారీశ్వర స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ ప్రధాన ద్వారం గుండా లోపలికి ప్రవేశించినా అర్ధనారీశ్వర స్వామి ధ్వజస్తంభంను దర్శించుకుని, స్వామి వారికి ప్రత్యేక దర్శనం క్యూలైన్ ద్వారా ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం శక్తిపీఠం భ్రమరాంబ అమ్మవారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు జరిపించడం జరిగింది.



# సంచారజాతులు, నిరాశ్రయులకు దుస్తులు పంపిణి

ముందడుగు హైదరాబాద్:

హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచారజాతులు, నిరాశ్రయులకు దుస్తులు, చిన్నారులకు స్కై పౌండేషన్ ఆధ్వర్యంలో ఆటవస్తువులు, వివిధరకాల తినుబండారాలను అందించారు. తమను వెతుకుంటూ వచ్చి, తమ అవసరాలను గుర్తించి దుస్తులు, ఇతర వస్తువులు పంపిణి చేసినందుకు సంచారజాతులు, నిరాశ్రయులు స్కై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవ సభ్యులు పాల్గొన్నారు.

# చీరకట్టులోనే మగువల అందం

## చీరలకు తెలుగు రాష్ట్రాలు ప్రసిద్ధి ■ కొన్ని రకాల చీరలపై ముందడుగు కథనం

ముందడుగు ప్రత్యేకం:

చీరకట్టులోనే మహిళల అందం దాగుందనే నానుడి ఉంది.. అందుకే విదేశీ మహిళలు కూడా భారతీయ చీరలపై ఆసక్తి చూపుతారు. అగ్గిపెట్టెలో పట్టే అంత చీర నేసిన చరిత్ర మన దేశానికి ఉంది. కాని మనదేశంలోని నేడు చేనేత మగ్గాలు నిరాదరణకు గురవుతున్నాయి. భారతదేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. ఆంధ్రా, ఒడిస్సాల నుంచి నూలు ఇకత్, జామ్దని, బనారస్ పట్టు, జరీలు, కంచి /తమిళనాడు పట్టు, గుజరాత్ రాజస్థాన్ టై & డై, సూరత్ టాంచౌ, పంజాబ్ పుల్కారి, బెంగాల్ ఢకై, బాలుచరి సిల్క్, అస్సాం మూగా సిల్క్, మహేశ్వరీ జరీ, పటోల డిజైన్, చందేరి సిల్క్, పైథాని సిల్క్, కోటా పేపర్ సిల్క్, మధ్యప్రదేశ్/ ఆంధ్రప్రదేశ్/ ఉత్తరప్రదేశ్/ ఒడిస్సా/ బెంగాల్ టసర్ సిల్క్, ఖాదీ సిల్క్, మైసూరు సిల్క్, కాశ్మీర్ సిల్క్, ఎరి ముడి సిల్క్, కాశ్మీర్ పష్మినా, శాహ్తూష్ పల్చని ఉన్ని, ఈశాన్య రాష్ట్రాల గిరిజనజాతుల రకరకాల చిహ్నాల రంగుల వస్త్రాలు, బీహార్ మధుబని, మహారాష్ట్ర వర్లి డిజైన్లు, ఇంకా ఎన్నెన్నో వివిధ వర్ణాల సమ్మేళనమే భారతీయ చేనేత.



## మహిళలు ధరించే చీరలలో కొన్ని రకాలు

### ధర్మవరం

అనంతపూర్ జిల్లాలోని ఒక చిన్న పట్టణం అయిన ధర్మవరామ్ గొప్ప హ్యాండ్లూమ్ రచనలు / చీరలకు ప్రసిద్ది చెందింది. ధర్మవరం యొక్క పట్టు చీరలు ప్రపంచవ్యాప్త కీర్తిని సంపాదించాయి. ఈ చీరలు మన రంగులతో విస్తృత సరిహద్దులను కలిగి ఉన్నాయి, ఇవి ఎక్కువగా శరీర రంగుకు భిన్నంగా ఉంటాయి.

### పోచంపల్లి

పోచంపల్లి ఒక చిన్న పట్టణం. కాని ఈ ప్రాంతం నేత మరియు సాంప్రదాయ చేతితో నేసిన చీరలు మరియు దుస్తుల పదార్థాలకు బాగా ప్రాచుర్యం పొందింది. ముఖ్యంగా పోచంపల్లి దాని ఇక్కట్ శైలి టై మరియు డైకి ప్రసిద్ధి చెందింది. పోచంపాలీ చీరల చరిత్ర 1800 A.D. పోచంపల్లీ యొక్క మాస్టర్ హస్తకళాకారులు అందమైన రంగులలో రంగు వేసిన థ్రెడ్లను అభివృద్ధి చేయడానికి మనోహరమైన పద్ధతులను ఉపయోగిస్తారు.

### నారాయణపేట

నారాయణపేట హ్యాండ్లూమ్ చీరలకు ప్రసిద్ది చెందింది. ఈ చీర మహారాష్ట్రకు చెందిన ఇల్కల్ మరియు సోలాపూర్ సారెస్ మాదిరిగానే కనిపిస్తుంది. ఈ చీరలు విస్తృత పల్లౌతో లేయర్డ్ లేదా పాటీ సరిహద్దును కలిగి ఉన్నాయి. దీనిని టాప్-టెన్నీ పల్లౌ అని పిలుస్తారు. చాలా చీరలకు పల్లౌ సరిహద్దుకు సరిపోయే కాంట్రాస్ట్ రంగులలో అల్లినది..

### ఉప్పాడ

ఉప్పాడ తూర్పు తీరంలోని బీచ్‌లో ఉన్న ఒక గ్రామం. ఈ గ్రామం కాకినాడకు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ అందంగా రూపొందించిన కాటన్ చీరలకు ఈ ప్రదేశం ప్రపంచ ప్రసిద్ధి చెందింది. సైర్స్ ఇంటర్ లాకింగ్ సిస్టమ్ యొక్క ప్రత్యేక సాంకేతికతతో అల్లినవి. దీనిలో ప్రతి థ్రెడ్ శరీరం, సరిహద్దు మరియు పల్లౌ యొక్క డిజైన్లను నేయడానికి ఇంటర్ లాక్ చేయబడుతుంది... ఇప్పుడు ఉప్పాడ పట్టు కూడా బాగా ప్రచుర్యం ఉంది.

### వెంకటగిరి

వెంకటగిరిని అంతకుముందు 'కాలి మిలి' అని పిలుస్తారు'. ఈ ప్రదేశం తిరుపతి సమీపంలో ఉంది మరియు పత్తి హ్యాండ్లూమ్ సారాలకు ప్రసిద్ధి చెందింది, ఈ ప్రదేశానికి చారిత్రక ప్రాముఖ్యత కూడా ఉంది. ఈ చీరలు 100 మరియు 120 గణనల చక్కటి కాటన్లతో తిప్పబడ్డాయి. ఇవి బంగారు దారం యొక్క సాధారణ సరిహద్దులను కలిగి ఉంటాయి మరియు గొప్పగా బ్రో.కేడ్ పల్లస్ కలిగి ఉంటాయి.

### బందరలంక

తూర్పు గోదావారి జిల్లాలోని తీరప్రాంత 'కొనాసెమా' ప్రాంతంలోని ఒక చిన్నగ్రామం. ఈ ప్రాంతంలో చేతితో నేసిన చీరలు ప్రపంచ ఖ్యాతిని సంపాదించాయి. చేతివృత్తులవారు 80 ల గణనలో చక్కటి వివిధ రకాల పత్తి సారాలను నేస్తారు మరియు ఇవి పట్టు సరిహద్దులు మరియు జారి లేదా కాటన్ బ్యూటా సరిహద్దులను గొప్ప పల్లస్ తో కనుగొన్నాయి.

### బందర్

బందర్ హ్యాండ్ నేసిన చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. బందర్‌ను మచిలిపట్నం లేదా మసులిపాట్నం అని పిలుస్తారు. ఇది కృష్ణ జిల్లాలోని ఒక నగరం. బట్టలపై చేతివృత్తులవారి కలమ్కారి కళ ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఇది పెన్ లాంటి సాధనంతో బట్టలపై డై-పెయింటింగ్ యొక్క సాంకేతికత. చేతివృత్తులవారు రంగు వేయడానికి పర్యావరణ అనుకూలమైన సహజ కూరగాయల రంగులను ఉపయోగిస్తారు. బందర్లో పెడన కళామకారికి చాలా పేరు ఉంది.

### మంగళగిరి

గుంటూర్ జిల్లాలోని ఒక చిన్న పట్టణం మంగళగిరి. ఇది విజయవాడలో ఒక భాగం. హ్యాండ్లూమ్ రచనలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. ఇవి ఎక్కువగా మహారాష్ట్రపక్షి శైలి సారాలను పోలి ఉంటాయి.



### గద్వాల్

మహబూబ్‌నగర్ జిల్లాలోని పురాతన పట్టణం గద్వాల్. చీరలను ఉత్పత్తి చేయడానికి అద్భుతమైన నైపుణ్యం కలిగిన పనిని ప్రదర్శిస్తారు. వీటిలో ఎక్కువ భాగం అందమైన పల్లస్‌తో విస్తృత మరియు గొప్ప సరిహద్దులను కలిగి ఉన్నాయి. నేతలు పత్తి, సహజ పట్టుతో మరియు పత్తి మరియు సహజ పట్టు లేదా సీకో చీరల చక్కటి మిశ్రమంతో చీరలను తయారు చేస్తారు. ఈ చీరలు ఎక్కువగా ఉన్నత సమాజం యొక్క ఎంపిక. సాంప్రదాయ రూపంతో అందమైన చీరలు నేత పద్ధతుల యొక్క గొప్ప సాంప్రదాయ విలువలను కలిగి ఉన్న ప్రొఫెషనల్ అద్భుతమైన వాటిని చూపుతాయి.

ముందడుగు
సోమవారం,
22-7-2024,
హైదరాబాద్





## అవయవదానాన్ని ప్రోత్సాహిస్తున్న
# రైల్వే శాఖ

- అవయవదానం చేసిన వారికి 42 రోజుల స్పెషల్ లీవ్
- రైల్వే ఉద్యోగులకు ప్రోత్సహించేలా కీలక చర్యలు

ముందడుగు రైల్వే:
భారతదేశంలో అవయవదానమంటే భయపడుతూ ఉంటారు. కాని అవయవ దానం చేయడం అంటే మనం ఇంకో ప్రాణం నిలబెట్టినట్టేనని వైద్య నిపుణులు చెబుతూ ఉంటారు. కాని భారతీయ రైల్వే అవయవదానం చేసిన ఉద్యోగులకు ప్రోత్సహించేలా కీలక చర్యలు తీసుకుంది. అవయవదానం చేసిన వారికి 42 రోజుల స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అవయవాలను దానం చేసే రైల్వే ఉద్యోగులు 42 రోజుల స్పెషల్ క్యాజువల్ లీవ్‌కు అర్హులని ప్రకటించింది.

గత సంవత్సరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో సంప్రదించి అవయవ దాతలకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరుకు సంబంధించి సూచనలను జారీ చేసింది. దాత నుంచి అవయవాన్ని తొలగించడం ఒక పెద్ద శస్త్రచికిత్స అని ఆసుపత్రిలో చేరడంతో పాటు ఆసుపత్రిలో చేరిన తర్వాత కూడా కోలుకోవడానికి సమయం అవసరమని డీఓపీటీ తెలిపింది. రైల్వే ఉద్యోగులకు ఈ సదుపాయాన్ని పొడిగిస్తూ అవయవ దానం మరొక మానవునికి సహాయం చేయడానికి ఒక గొప్ప కార్యకలాపం కాబట్టి స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రజా ప్రయోజనాల కోసం ఒక సంక్షేమ చర్య అని రైల్వే బోర్డు పేర్కొంది. గత వారం జారీ చేసిన ఉత్తర్వులో డాక్టర్ సిఫారసుపై దాత అవయవాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స రకంతో సంబంధం లేకుండా స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తామని రైల్వే శాఖ ఉద్యోగులకు సమాచారం అందించింది. అయితే అవయవ మార్పిడి శస్త్రచికిత్స రైల్వే ఆసుపత్రిలో లేదా ఎంపానెల్ చేయబడిన ప్రైవేట్ సంస్థలో జరిగిన షరతుకు ఈ సౌకర్యం లోబడి ఉంటుందని స్పష్టం చేసింది.



# అరుదైన అమ్మాయి కథ

పురుషాధిక్య ప్రపంచాన్ని అధిగమించి తనదైన ముద్ర వేసిన అరుదైన అమ్మాయి కథతో రూపొందిన వెబ్‌సిరీస్ 'బృందా'. టైటిల్‌రోల్ త్రిష పోషించారు. తను నటించిన తొలి వెబ్‌సిరీస్ ఇదే కావడం విశేషం. ఆగస్ట్ 2 నుంచి సోనీ లీవ్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు తమిళ్, కన్నడ , మలయాళం, మరాఠీ, బెంగాలీ, హిందీ భాషల్లోనూ ఈ సిరీస్‌ని చూడొచ్చు. ఈ సిరీస్‌కు సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. భావోద్వేగ పూరితంగా, థ్రిల్లర్ అంశాలతోపాటు ఇన్వెస్టిగేషన్‌కి సంబంధించిన సన్నివేశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇంద్రజిత్ సుకుమారన్, జయప్రకాశ్, ఆమని, రవీంద్రవిజయ్, ఆనంద్‌సామి, రాకేందుమౌళి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ సిరీస్‌కు కెమెరా: దినేశ్ కె.బాబు, దర్శకత్వం: సూర్య మనోజ్.

## బిగ్ బాస్ ఓటీటీ సీజన్ 3లో అర్మాన్ మాలిక్



ముందడుగు హైదరాబాద్:
సోషల్ మీడియా సెలబ్రిటీ అర్మాన్ మాలిక్ ప్రస్తుతం అనిల్ కపూర్ హోస్ట్ చేస్తున్న బిగ్‌బాసొట్ 3లో పాల్గొంటున్నారు. మిస్టర్ షఫీ సామి ఫిట్‌నెస్‌పై పోస్టర్‌ను విడుదల చేసి మాలిక్ కుటుంబానికి ఎక్కువ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సెషన్‌లో మిస్టర్ మాలిక్‌ను గెలిపించేందుకు వీలైనంత ఎక్కువ ఓటు వేయాలని భారతదేశ ప్రజలకు, ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన జాన్వీకపూర్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీకపూర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యింది. ఈ విషయాన్ని జాన్వీ తండ్రి బోనీ కపూర్ వెల్లడించారు. ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటుంది ఆయన తెలిపారు. ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన జాన్వీ కపూర్గ త గురువారం ముంబైలోని ఓ ఆస్పత్రిలో చేరింది. ప్రస్తుతం జాన్వీ కోలుకోవడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు త్వరలోనే నార్మల్ అవ్వబోతునట్లు వెల్లడించాడు. ఇక గత కొన్ని రోజులుగా బిజీ షెడ్యూల్స్‌తో గడుపుతుంది జాన్వీ. గత వారం అంబానీ పెళ్లి వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది.

